# పనికిరాని పెద్దరికాలు!!

✖

రచన: మాస్టర్ రవి



'నాకీ జీవితంలో ఇంకా ఏం మిగిలిందని తమ్ముడూ...ముండావాళ్ళందాకీ, నాగురించే కావాలి. నేనేం ఒకళ్ల సొమ్ము ఆశించానా? ఒకరి పంచన చేరానా? చచ్చి ఏలోకాన ఉన్నారో ఆ మహారాజు (ఈవిడకీ డౌటు రావడం సహజమే మరి. ఎంచేతంటే ఆయన చిన్నా పెద్దా తేడా లేకుండా, బీదా బిక్కీ భేదం లేకుండా, అందరి దగ్గరా ముక్కుపిండి, మరీ లంచాలు, కంచాలనిండా సంపాయించాడు. అంచేత ఆయన వున్నలోకం స్వర్గమా, నరకమా అని ఈమెగారి అనుమానం)... ఆయన ఆర్జించి పోయారు. ఏదో ఇలా నేను గడుపుకొస్తున్నాను'...రొప్పుతూ ఆయాసంగా ఆగిపోయారు సత్య శివసుందరమ్మగారు.

ఆమెలో సత్యం సంగతిగాని సౌందర్యం సంగతి గాని ఖచ్చితంగా చెప్పడం కష్టం గానీ, అందరిమీదా శివమెత్తినట్టు చిందు వెయ్యడం మాత్రం నిజం. అంచేతనే ఆమెని వ్యావహారికంగా, అందరూ శివమ్మగారూ అని పిలుస్తూంటారు.

ఇంతకీపైన ఆమెగారు అన్నమాటలకి కారణం పాపం ఆ వారంలో మూడోసారి సినిమాకి వెళ్ళలేక పోవడమే! ఆ సినిమా చచ్చినోళ్లు బుకింగ్‌క్లోజ్ చేసేశారంట అదీ ఈవిడ ఘోష.

భర్తపోగా, కడుపున ఒక్కకాయా కాయకపోగా ఏభై వేలు చేసే ఓ చక్కని ఇల్లూ, బేంక్‌లో పాతిక వేలు అక్కౌంటు. ఇంట్లో జీతం బత్తెం లేని, సకలమాల చాకిరీ చేసే- ఓ దూరపు బంధువు-అదే ఊళ్ళో రిటైరై, వార్ధక్య ముంచుకురాగా, వేరే ఏపనీ చేసే అర్హతా ఆరోగ్యమూ, కోల్పోయి, గడచిన జీవితపు స్మృతులు రోజూ నెమరు వేసుకుంటూ, రోజులు గడుపుకు వస్తున్న ఆమె తమ్ముడూ మరదలూ...ఇవీ శివమ్మగారి గురించిన సంక్షిప్త సమాచారం.

వయస్సు ఏభైయ్యో పడి దాటిపోయినా మనిషి మాత్రం మరో చీకూ, చింతా లేని కారణాన, బాదరబందీ లేవీ కాళ్లకు చుట్టుకోని కారణాన, అనకూడదేమోగాని - ముండ

బలుపు-అంటారే అలాగ్గ డబుల్ గుమ్మడి కాయలా తయారై లేస్తే కూచోలేక, కూచుంటే లేవలేక, మహా యమయాతన పడి పోతూంటారు. మొగుడుండేప్పటి సంగతి తెలీదుగానీ. ఇప్పుడు మాత్రం ఆమెకు సినిమాలే జీవితం.


ఏ సినిమాలో, ఏ హీరో ఏ హీరోయిన్‌తో ఎలా యాక్ట్ చేశాడో ముందావాడు ఎంతగట్టిగా ఆ హీరోయిన్‌ని కౌగలించేసుకున్నాడు, రేప్ సీన్ ఎంత చక్కగా చిత్రీకరించారు, తొడలు చూపుతూ, ఆ డేన్సర్ ఎంత మత్తెక్కించేసింది...


'నువ్వేవంటే అడనుగానీ విశాలాక్షి ...మరీ అంతగా ఆముండ విరగబడి పోయిందేవిటి! ఇదేంపోయే కాలం! సిగ్గుకో ఒళ్లు చచ్చి పోయిందనుకో...' అని ఆవిడ అంటూంటే ఎంత కృత్రిమంగా, అసహ్యంగా ఉంటుందో చెప్పలేం!

అంత ఒళ్ళు చచ్చిపోతే, ఈ హిడింబాసుకి, ఆసినిమాకి నాలుగోసారి ఎందుకు వెళ్లాలిట


మోటార్లు SRF పంపులు

రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించబడినవి. మోటారు, పంపులను రైతులకు ప్రైమరి లేండ్ డెవలప్‌మెంట్ వారిద్వారా సప్లై చేయబడును.





* స్వల్ప విద్యుచ్ఛక్తితో
* అత్యధికమైన మంచినీళ్లు
* ఎక్కువకాల మన్నిక
* నిశ్శబ్దంగా పరుగు
* శ్రేష్ఠమైన తయారీ
* ఖర్చులో తక్కువ
* శ్రేష్ఠమైనలోహం

[ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను]

: తయారించువారు :

Phone: 24730


**SRI RENUKA FOUNDRY**

GANAPATHI (P.O.) COIMBATORE-641006


# ఎలెన్ మోటార్లు మరియు పంపులు

ELLEN

ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



*Manufacturers of :*
Single Phase Motors. 3 Phase Motors
Centrifugal Pumps, Domestic Pumps.
Domestic Mono Blocks and Jet Pumps
Jet Mono Blocks.



For Particulars :

**ELLEN INDUSTRIES**

Peelamedu :: Coimbatore - 641004

................ : బ్రాంచి : ................

ఎలెన్ ఇండస్ట్రీస్

**7-8-177, ఘస్ మండి,**

**సికిందరాబాదు-3 (ఎ.పి)**


ఒక్కోసారి నాకనిపిస్తుంది '**ఆవిడకుగాని** సెక్స్ పెర్వర్టెడ్‌నెస్ రాలేదు కదా' అని. ఆ మగమహారాజు బతికున్నన్నాళ్లూ డబ్బు ఎలా సంపాయించాలీ – అనే ఆలోచించేవాడేమో గానీ. ఈ దుబ్బులాంటి పెళ్లానికి సకల ఆనందాలూ, ఎలా సంపాయించాలీ అని ఆలోచించి వుండక పోవచ్చు. ఈమెగారికి ఆదుర్ద తీరక, మరో మార్గాంతరం కానక, ఇలా సినిమాలు. చవకబారు సెక్స్ పుస్తకాలూ, చూసి, చదివి తృప్తిపడుతూందని, మనం అంచనా వేసుకో వచ్చు. ఆవిడ తమ్ముడిగారికి ఇంకా పెళ్లి కాని ఇద్దరు అమ్మాయిల గురించీ!

వయసొస్తే అసలేం చెప్పకుండానే-వాటంతట అవే అన్నీ తెలిసొస్తాయి కదా! స్త్రీ పురుషులకి అలాంటిది వయసు రాకుండానే ఎంతో మంది అనుభవజ్ఞులకే తెలీని అనేక రహస్యాలు ఈకాలం పిల్లలకి అణువణువునా జీర్ణించుకు పోతున్నాయీ అంటేనూ, అక్రమ సంబంధాలు ఎక్కువై, ఎందుకూ కొరగాకుండా పతనమై పోతున్నారూ, అంటేనూ, కారణం ఈనాడు విజృంభించిన సెక్స్ తఫానే!

తప్పులుచేసే పిల్లల్ని సరైన మార్గంలో పెట్టి వారిని గైడ్ చెయ్యవలసిన పెద్దలే-వాగి 'ఒకేయ్ ... ఓ పెగ్గేసుకో ... మావఁజాగా వుంటుంది...' అని తండ్రి కొడుకునంటూన్న నాగరికత, పెరిగి పోతే ఇహ యువతరం భవిష్యత్తు ఏమిటి?

ఈ శివమ్మగారు రోజూ కముద్మ గారింటికొచ్చి ఫలానా పుస్తకంలో 'వచ్చినాడు... మరే అంత పచ్చిగా రాశేశాడేమిటి విజయా, పెట్రేగి పోతున్నారు సుమా ఈరాతగాళ్ళు.

(తరువాయి 93వ పేజీలో)

(76-వ పేజీ తరువాయి)

అల్లాపుస్తకంలో బొమ్మలు చూశావుటే చూడామణీ ఛీఛీ చూశ్లేం అనుకో నాకు తెలీకడుగుతానుగానీ ఎలా రాసినా, మాంచి సరదాగా వుంటుంది సుమా! ఇదిగో గొడవ చెయ్యకు ఈ బొమ్మ చూశావా? అంటూ జాకెట్ లోంచి, రాకెట్ లా మొనిసిపోతున్న సుందరిగల జాకెట్ తో (కవర్ పేజీ) వున్న పుస్తకాన్ని బయటకు తీసి రహస్యంగా ఆపిల్లలకి చూపిస్తూ, విడమరచి, విప్పి చెప్తాంటే, తెలిసీ తెలియని మిడిమిడిజ్ఞానంతో, కోర్కెలే తప్ప, ఆకోర్కెల కొసనవున్న విషపుకోరల కాటులు తెలియని ఈ యువతుల భవిష్యత్తు ఏమౌతుంది !

ఇంట్లో తలిదండ్రులున్నారన్న మాటే గానీ, ఆ తండ్రిగారికి ముందు నించీ ఇంట్లో ఎవరిమీదా. ఎట్టి అదుపాజ్ఞలూ లేవు. తల్లి రోజూ 'రామరామ అని నోరారా ఆరామునీ కొలవరె జనులారా" అని పాడుకుంటూ, అటు వంట, ఇటు భజన తప్ప వేరే లోకం ఎరగని సత్తెకాలపు సత్తెమ్మ. ఆవిడ పేరు కూడా సత్తెమ్మే లెండి. అంచేత ఈ ఇంటికి శివమ్మ అధినేత.

మొదటిరోజు మొదటి ఆట సినిమా! ఈ మహా కాయంపక్కన విడుతూన్న మల్లె మొగ్గ లాంటి విజయా, చూడామణులు వెళ్లి తీరాల్సిందే. ఆ రద్దీలో ఒకళ్లనొకళ్లు తోసుకుంటూ, రాసుకుంటూ, నలిగి పోతూ చెదిరిన జుత్తుతో, చెదిరిన మనసుతో, ఓసారి పిల్లకి జరిగిన అవమానం, ఇంకోళ్లైతే ఉరోసుకు చచ్చేవారు గానీ పుస్తకాల్లో రాసినట్లు సినీమాల్లో చూపుతున్నట్టు, అబ్బాయిలు పిల్లతో కాస్త సరసంగా ప్రవర్తింగగానే, కామూ



హీరోయిన్లమైపోయామనే ఊహలు భావించారు గానీ, అదెంత అధోగతిలోకి తోస్తోందో, గ్రహించలేక పోయారు. ఊరగడ కళ్లారా చూసిన శివమ్మ, పట్టలేని ఆనందతో 'వయసులో అంతేనే పిల్లా ఎవర్నని ఆపగలం? ఏమీ జరగనట్టు దులుపుకు పోతూండాలి పద ఇంకెక్కడేనా ఊరభస అనేవు ఇదో సరదా అని సరిపెట్టుకోక పోతే, కుర్రాళ్లతో తగువు పెట్టుకుంటామా?" అని సర్ది చెప్పింది.

మంచో, చెడ్డో కొత్తరుచులు ఎప్పుడూ హాయిగానే వుంటాయి, గానీ వాటి పర్యవసానాలు తెలిసేవి, ఆతర్వాతనే!

చివరికి విజయను ఎవడో లేవదీసుకు పోయాడని, చూడామణి నాలుగో నెల కడుపుతో వూరి చివరి బావిలో పడి చచ్చిపోయిందని విన్నప్పుడు నేనేం బాధపడలేదు చాలా సంతోషించాను,

శివమ్మ లాంటి అత్తలు, చేతకాని తలిదండ్రుల మధ్య ఈ అమ్మాయిలిద్దరూ మరింకెన్నాళ్లో నాశనమైపోయి, లోకంలో చులకనైపోయి, చిరిగిన విస్తరిలా, తెగిన గాలి పటంలా బతికే బతుకు-తొందరలోనే వారి చరిత్ర ముగిసి పోయినందుకు చాలా ఆనందించాను చెప్పకేం?

నా బాధ ఇప్పటికి ఒక్కటే!

శివమ్మ ఇంకా తన తప్పు తెలుసుకోలేదు తన వయసుకు తగ్గ విధంగా మసలుకో లేదు.

వారానికీ నాలుగు సినిమాలు, ప్రతిరోజూ ఓ కొత్త సెక్స్ పుస్తకం- ఆమె జీవితం సాగిపోతూనే వుంది.

ఇలాంటి పెద్దలు లేకపోతేనేం! యువతరానికేం నష్టం!